# Government City College (A)
# Hyderabad-500002

**(Affiliated to Osmania University)**
**Accredited with $B^{++}$ Grade by NAAC**
https://gdcts.cgg.gov.in/charminar.edu

## Report on Seminar

| | |
|---|---|
| Department | **Telugu** |
| Date | **27th December 2021** |
| Topic | **Seminar on Parallel Cinema** |
| Speakers | **B.Narasinga Rao**, National Best Film Director Awardee<br>**Satish Chandra,** Senior Journalist, **Shankar**, Famous Director |
| Summary | Dept. of Telugu has organized a seminar on "Parallel Cinema" in 34th Hyderabad National Book Fair in association with Telangana Sahitya Akademi & Dept. of Language & Culture on 27th Dec 2021.<br>Juluri Gourishankar, chaired the session. The guests said that in India, Parallel cinema in Telugu started with films like Malli and Pedda Manushulu. Ankur and Nishant, directed by Sam Benigal, were symbolic of parallel films in the 1974 area. Adhuri Gopala Krishnan, Arvindan in Kerala, Mrinal Sen, Satyajit Roy in Bengal, B. Narasingarao in Telugu, has brought out thoughtful and insightful movies. Veteran actor Tanikella Bharani said that it is a parallel film that documents life and it is just not for entertainment. Satish Chandra said that Chindu Ellamma is a personification of parallel art. She impressed the audience with her acting skills in both male and female roles. He said parallel films would change society. The seminar was coordinated by Dr.J.Neeraja and Dr.Koyi Koteswara Rao. |
| Students Participated | 70 |

**Government City College (A)**
**Hyderabad-500002**
**(Affiliated to Osmania University)**
**Accredited with B++ Grade by NAAC**
https://gdcts.cgg.gov.in/charminar.edu

**తెలుగు శాఖ**

**సమాంతర సినిమా**

సదస్సు–27.12.2021

ఎన్టీఆర్ స్టేడియం 34వ హైదరాబాద్ జాతీయ బుక్ ఫెయిర్లో చిందు ఎల్లమ్మ వేదికపై తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ అధ్యక్షతన, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, సిటీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో సమాంతర సినిమా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సుప్రసిద్ధ సినీ దర్శకులు బీ నర్సింగరావు, సినీ దర్శకులు ఎన్.శంకర్, భాషా సంస్కృతి శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, సినీ నటులు తనికెళ్ల భరణి, ప్రభుత్వ సిటీకళాశాల ప్రిన్సిపాల్ బాల భాస్కర్, సుప్రసిద్ధ కవి సతీష్ చందర్, ప్రముఖ సినీ విమర్శకులు రమేష్ బాబు హాజరయ్యారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ భారత దేశంలో సమాంతర సినిమా మాలపల్లి, పెద్దమనుషులు లాంటి చిత్రాలతో ప్రారంభమయ్యాయని అన్నారు. శామ్ బెనిగళ్ దర్శకత్వంలో వచ్చిన అంకుర్, నిశాంత్ లాంటి చిత్రాలు 1974 ప్రాంతంలో సమాంతర సినిమాలకు ప్రతీకలుగా నిలిచాయి. కన్నడంలో పట్టాభీ, కేరళలో ఆదూరి గోపాల కృష్ణన్, అరవిందన్ బెంగాల్లో మృణాల్ సేన్, సత్యజిత్ రాయ్, తెలుగులో బి.నరసింగరావు రంగులు కల, మా భూమి, దాసి లాంటి చిత్రాలు తీశారు. హక్కుల కోసం పోరాడే చోట మంచి చిత్రాలు వస్తాయి అని తెలిపారు. ప్రముఖ నటుడు తనికెళ్ల భరణి మాట్లాడుతూ వినోదం కోసం సినిమా కాక జీవితాన్ని డాక్యూమెంట్ చేసేదే సమాంతర సినిమా అని అన్నారు. సతీష్ చంద్ర మాట్లాడుతూ.. సమాంతర కళారూపానికి చిందు ఎల్లమ్మ నిలువెత్తు' నిదర్శనమని ఆమె స్త్రీ. పురుష వేషాలు వేసి మెప్పించేదని. సమాంతర సినిమాలు సమాజంలో మార్పు తీసుకొస్తాయని అన్నారు.

# హైదరాబాద్ బుక్ ఫెయిర్
# తెలంగాణ సాహిత్య అకాడమీ
# &
## తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ,
## తెలుగు విభాగం, ప్రభుత్వ సిటీ కళాశాల

సంయుక్త ఆధ్వర్యంలో

# సమాంతర సినిమా సదస్సు

తేదీ: 27.12.2021, సమయం: సా. 6.30 గం.

చిందుఎల్లమ్మ వేదిక

స్థలం: తెలంగాణకళాభారతి (ఎన్.టి.ఆర్ స్టేడియం)

| | |
|---|---|
| సభాధ్యక్షులు | **శ్రీ జూలూరు గౌరీశంకర్,** చైర్మన్, తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షులు, హైదరాబాద్ బుక్ ఫెయిర్ |
| ముఖ్య అతిథి | **శ్రీ బి.నరసింగరావు,** సుప్రసిద్ధ సినీ దర్శకులు |
| విశిష్ట అతిథి | **శ్రీ ఎన్.శంకర్,** ప్రముఖ సినీ దర్శకులు |
| ఆత్మీయ అతిథులు | **శ్రీ మామిడి హరికృష్ణ,** సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ |
| | **శ్రీ తనికెళ్ల భరణి,** సినీ నటులు,దర్శకులు |
| | **డా. పి.బాల భాస్కర్,** ప్రిన్సిపాల్, ప్రభుత్వ సిటీ కళాశాల |
| | **శ్రీ సతీష్ చందర్,** సుప్రసిద్ధ కవి, పాత్రికేయులు |
| | **శ్రీ హెచ్.రమేష్ బాబు,** ప్రముఖ సినీ విమర్శకులు, రచయిత |
| సమన్వయం | **డా. జె.నీరజ,** సహాయ ఆచార్యులు |
| | **డా. కోయి కోటేశ్వరరావు,** సహాయ ఆచార్యులు |
| నిర్వహణ | **శ్రీ కోయ చంద్రమోహన్,** కార్యదర్శి, హైదరాబాద్ బుక్ ఫెయిర్ |
| | **శ్రీ వేముల వెంకటేశ్వర్లు,** అధ్యక్షులు, తెర సాంస్కృతిక కళామండలి |

B.Narasinga Rao, Renowned Telugu Film Director







Mamidi Harikrishna, Director, Dept. of Language & Culture

N.Shankar, Popular Telugu Film Director







Satish Chandar, Sr Joournalist & Critic

# Tanikella Bharani, Famous Actor, Writer & Director






## హక్కుల కోసం పోరాడే చోట మంచి చిత్రాలు వస్తాయి

**●హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో సమాంతర సినిమా సదస్సు**

**నవతెలంగాణ-అడిక్‌మెట్**

హక్కుల కోసం పోరాడే చోటా మంచి చిత్రాలు వస్తాయని సమాంతర సినీ సదస్సులో విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఎన్టీఆర్ స్టేడియం 34వ హైదరాబాద్ జాతీయ బుక్ ఫెయిర్‌లో చిందు ఎల్లమ్మ వేదికపై తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ అధ్యక్షతన, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సిటీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో సమాంతర సినిమా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సుప్రసిద్ధ సినీ దర్శకులు బీ . నర్సింగరావు, సినీ దర్శకులు ఎన్.శంకర్, భాషా సంస్కృతి శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, సినీ నటులు తనికెళ్ల భరణి, ప్రభుత్వ సిటీకళాశాల ప్రిన్సిపాల్ బాల భాస్కర్, సుప్రసిద్ధ కవి సతీష్ చందర్, ప్రముఖ సినీ విమర్శకులు రమేష్ బాబు హాజరయ్యారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ భారత దేశంలో సమాంతర సినిమా మల్లి, పెద్దమనుషులు లాంటి చిత్రాలతో ప్రారంభమయ్యాయని అన్నారు. శామ్ బెనిగళ్, అంకుర్ నిశాంత్ లాంటి చిత్రాలు 1974 ప్రాంతంలో పార్లల్ సినిమాలకు ప్రతీకలుగా నిలిచాయి. కన్నడంలో పట్టాభీ , కేరళలో ఆదూరి గోపాల కృష్ణన్, అరవిందన్ . బెంగాల్‌లో మృణాల్ సేన్, సత్యజిత్ రాయ్, తెలుగునాట బి .నరసింగరావు రంగులు కల, మా భూమి, దాసి లాంటి చిత్రాలు తీశారు. హక్కుల కోసం పోరాడే చోట మంచి చిత్రాలు వస్తాయి అని తెలిపారు. శ్రీధర్, ప్రేమ రాజు, శంకర్ లాంటి వారు మంచి సినిమాలు తీశారు అని గుర్తు చేసుకున్నారు. ప్రముఖ నటుడు తనికెళ్ల భరణి మాట్లాడుతూ వినోదం కోసం సినిమా కాక జీవితాన్ని డాక్యుమెంట్ చేసేదే సమాంతర సినిమా. సత్యజిత్ రాయ్ సినిమాలు తనకు మొదటిలో నచ్చేవి కావు, కృష్ణ శాస్త్రి తన నాటకం చూసి జీవితాన్ని చూపించింది అని అనటంతో అబ్బాస్, బలరాసాహిణి లాంటి వారి ప్రేరణతో తాను మిథునం తీశానన్నారు. కులాంతర సినిమా మ్యూజియంలో పెట్టాలి. ఓటీటీ వాళ్ల ఎలాంటి సినిమా అయినా తీసుకునేందుకు అవకాశం కలిగిందని అన్నారు. సతీష్ చంద్ర మాట్లాడుతూ.. సమాంతర కళారూపానికి చిందు ఎల్లమ్మ నిలువెత్తు నిదర్శనమని ఆమె స్త్రీ, పురుష వేషాలు వేసి మెప్పించేదని, సమాంతర సినిమాలు సమాజంలో మార్పు తీసుకొస్తాయని అన్నారు.

నవతెలంగాణ Tue, 28 December 2021
https://epaper.navatelangana.com/c/65235825

News Clipping